# భారత రాజ్యాంగంలో 'విద్య' ఏ జాబితాలో ఉంది?



డి. సైదులు
సబ్జెక్టు నిపుణులు

## జనరల్ స్టడీస్
### ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం



### మాదిరి ప్రశ్నలు

1. జతపరచండి.
**ప్రభుత్వ తరహాలు:**
1. కేబినెట్ ప్రభుత్వం
2. అధ్యక్ష ప్రభుత్వం
3. సమాఖ్య ప్రభుత్వం
4. ఏక కేంద్ర ప్రభుత్వం
**ప్రధానమైన లక్షణాలు:**
ఎ. అధికారాల వేర్పాటు
బి. సమష్టి బాధ్యత
సి. అధికారాల వికేంద్రీకరణ
డి. అధికారాల కేంద్రీకరణ
1) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
2) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
3) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
4) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి

2. రాజ్యాంగ సభ అధ్యక్షుడు ఎవరు?
1) డాక్టర్.బి.ఆర్. అంబేడ్కర్
2) సచ్చిదానంద సిన్హా
3) బాబూ రాజేంద్రప్రసాద్
4) జవహర్‌లాల్ నెహ్రూ

3. వింగ్స్ ఆఫ్ ఫైర్ (Wings of Fire) ఎవరి స్వీయ చరిత్ర పేరు?
1) ఆర్. వెంకట్రామన్
2) కె.ఆర్. నారాయణన్
3) రాధాకృష్ణన్
4) ఎ.పి.జె. అబ్దుల్ కలాం

4. భారతదేశ రాష్ట్రపతిగా ఎన్నికైన మొదటి దళితుడు ఎవరు?
1) కె.ఆర్. నారాయణన్
2) దామోదరం సంజీవయ్య
3) ఆర్. వెంకట్రామన్
4) శంకర్ దయాళ్ శర్మ

5. 'సమాన పనికి సమాన వేతనం' అంటే..
1) ప్రాథమిక హక్కు
2) ఆదేశిక సూత్రం
3) ప్రాథమిక విధులు
4) పైవేవీ కావు

6. ఓటింగ్ వయోపరిమితిని 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించిన రాజ్యాంగ అధికరణ ఏది?
1) అధికరణ 324 2) అధికరణ 325
3) అధికరణ 326
4) అధికరణ 327

7. కింది వాటిలో ఏ స్వేచ్ఛ భారత రాజ్యాంగం కల్పించలేదు?
1) భారత దేశమంతా యథేచ్ఛగా సంచరించే స్వేచ్ఛ
2) నిరాయుధంగా, శాంతియుతంగా సమావేశమయ్యే స్వేచ్ఛ
3) ఏదైనా వృత్తిని, వ్యాపారాన్ని నిర్వహించే స్వేచ్ఛ
4) ఆస్తిని సంపాదించే, సొంతం చేసుకునే, బదిలీ చేసే స్వేచ్ఛ

8. కింది వాటిలో ఏ హక్కును డా.బి.ఆర్. అంబేడ్కర్ రాజ్యాంగానికి 'హృదయం, ఆత్మ'గా అభివర్ణించారు?
1) సమానత్వపు హక్కు
2) స్వాతంత్ర్యపు హక్కు
3) మతస్వాతంత్ర్యపు హక్కు
4) రాజ్యాంగ పరిహారపు హక్కు

9. భారత రాజ్యాంగంలోని ఏ భాగం అంతర్జాతీయ శాంతి, భద్రతను పెంపొందించే బాధ్యతను తెలియజేస్తుంది?
1) ప్రాథమిక హక్కులు
2) ప్రాథమిక విధులు
3) రాజ్య విధాన ఆదేశిక సూత్రాలు
4) అత్యవసర పరిస్థితి అధికరణలు

10. పార్లమెంటులో భాగస్వాములు ఎవరు?
1) ప్రధానమంత్రి, లోక్‌సభ, రాజ్యసభ
2) మంత్రి మండలి, ప్రధానమంత్రి, లోక్‌సభ
3) లోక్‌సభ, రాజ్యసభ, స్పీకర్
4) లోక్‌సభ, రాజ్యసభ, భారత రాష్ట్రపతి

11. కేంద్ర మంత్రుల జీతభత్యాలు ఎవరు నిర్ణయిస్తారు?
1) పార్లమెంటు
2) కేబినెట్ సచివాలయం
3) ఆర్థిక మంత్రాలయం
4) భారత రాష్ట్రపతి

12. ఒక సాధారణ బిల్లును పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశానికి నివేదించినపుడు దేని ద్వారా ఆమోదించాలి?
1) ఉభయ సభల మొత్తం హాజరైన, ఓటేసిన సభ్యుల్లో సాధారణ ఆధిక్యంతో
2) ఉభయ సభల మొత్తం సభ్యులతో మూడింట రెండు వంతుల ఆధిక్యం
3) ఉభయ సభల మొత్తం సభ్యులతో సాధారణ ఆధిక్యం
4) ఉభయ సభల మొత్తం సభ్యుల్లో హాజరై, ఓటేసిన సభ్యుల్లో మూడింట రెండు వంతుల ఆధిక్యం

13. కింది వాటిలో దేనిని భారత రాజ్యాంగంలో ప్రస్తావించలేదు?
ఎ. ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రి మండలి
బి. రాష్ట్ర మంత్రిమండలి సమష్టి బాధ్యత
సి. రాష్ట్ర మంత్రుల రాజీనామా
డి. ఉపముఖ్యమంత్రి పదవి
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) ఎ, సి

14. భారత సుప్రీంకోర్టుకు సంబంధించి, కింది వాక్యాల్లో సరైంది ఏది?
ఎ. సుప్రీంకోర్టుకు భారతదేశంలోని ఏదైనా న్యాయస్థానం/ట్రిబ్యునల్ నుంచి అప్పీల్‌ను స్వీకరించే అధికారం ఉంటుంది.
బి. సుప్రీంకోర్టుకు రాష్ట్రపతి ద్వారా నిర్దేశించిన శాసనాత్మక / వాస్తవాత్మక ప్రశ్నలపై సలహాపూర్వక అభిప్రాయాన్ని వెల్లడించే అధికారం ఉంటుంది.
సి. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల జీతాలు రాష్ట్ర సంఘటిత నిధి నుంచి చెల్లిస్తారు.
డి. సుప్రీంకోర్టు అధికార పరిధి భారతదేశంలోని అన్ని ఇతర న్యాయస్థానాలపై కట్టుబడి ఉంటుంది.
1) ఎ, సి 2) సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, డి

15. రాష్ట్ర 'ఓట్ ఆన్ అకౌంట్' కాలపరిమితి ఎంత?
1) నెల రోజులు 2) మూడు నెలలు
3) ఆరు నెలలు 4) సంవత్సరం

16. పార్లమెంటు సభ్యులు కాని వారు మంత్రిగా ఉంటే ఎన్ని నెలల్లో ఎన్నికవ్వాలి?
1) రెండు నెలలు 2) నాలుగు నెలలు
3) ఆరు నెలలు 4) సంవత్సరం

17. జతపరచండి.
**అధికరణలు:**
ఎ. 39 (ఎ) అధికరణ
బి. 43 అధికరణ
సి. 44 అధికరణ
డి. 50 అధికరణ
**విషయాలు/అంశాలు:**
1. కార్మికులకు సరైన వేతనాలు
2. కామన్ సివిల్ కోడ్ (ఒకే పౌరస్మృతి)
3. న్యాయశాఖ నుంచి కార్యనిర్వాహక శాఖవేరు
4. ఉచిత న్యాయ సహాయం
1) ఎ-1, బి-4, సి-2, డి-3
2) ఎ-4, బి-1, సి-3, డి-2
3) ఎ-4, బి-1, సి-2, డి-3
4) ఎ-1, బి-4, సి-3, డి-2

18. రాజ్యాంగంలోని ఏ విభాగం/ ప్రకరణల్లో ప్రాథమిక విధుల ప్రస్తావన ఉంది?
1) విభాగం IV ప్రకరణ 51
2) విభాగం III ప్రకరణ 51
3) విభాగం IV(A) ప్రకరణ 51(A)
4) విభాగం III(A) ప్రకరణ 51

19. రాష్ట్ర స్థాయిలో లోకాయుక్తల నియామకం చేసిన క్రమంలో కింది రాష్ట్రాలని అమర్చండి?
ఎ. మహారాష్ట్ర బి. ఒడిశా
సి. ఆంధ్రప్రదేశ్ డి. ఉత్తరప్రదేశ్
ఇ. కర్ణాటక
1) బి, ఎ, డి, సి, ఇ 2) ఎ, సి, డి, బి, ఇ
3) బి, ఎ, డి, ఇ, సి 4) బి, డి, ఇ, సి, ఎ

20. కింది వాటిలో ఎవరి పరిపాలన కాలంలో అంతర్రాష్ట్ర మండలిని ఏర్పాటు చేశారు?
1) 1975లో కాంగ్రెస్ ప్రభుత్వం
2) 1978లో జనతా ప్రభుత్వం
3) 1990లో జనతాదళ్-నేతృత్వ ప్రభుత్వం
4) 1996లోయునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం

21. కేంద్ర మంత్రి మండలి సభ్యుల సంఖ్య లోక్‌సభ సభ్యుల సంఖ్య 15 శాతానికి మించకుండా కట్టడి చేసిన రాజ్యాంగ సవరణ ఏది?
1) 89వ రాజ్యాంగ సవరణ 2001
2) 91వ రాజ్యాంగ సవరణ 2003
3) 92వ రాజ్యాంగ సవరణ 2002
4) 93వ రాజ్యాంగ సవరణ 2003

22. జోనల్ మండలి ఛైర్మన్ ఎవరు?
1) ప్రధానమంత్రి నామినేట్ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి
2) రాష్ట్రపతి నామినేట్ చేసిన కేంద్రమంత్రి
3) పదవి రీత్యా హోదాలోని హోంమంత్రి
4) ఉపరాష్ట్రపతి

23. కింది వాటిలో రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ప్రకటన పర్యవసానాలు కానివేవి?
ఎ. రాష్ట్ర శాసనసభ రద్దు
బి. రాష్ట్రంలో మంత్రి మండలిని తొలగించడం
సి. స్థానిక సంస్థలను రద్దు చేయడం
డి. రాష్ట్ర పరిపాలనను కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం.
1) ఎ, బి, డి 2) ఎ, సి
3) బి, సి 4) ఎ, సి, డి

24. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఒక హైకోర్టు న్యాయమూర్తిని సుప్రీంకోర్టు తాత్కాలిక న్యాయమూర్తిగా హాజరు కావాలని భారత ప్రధాన న్యాయమూర్తి కోరాలంటే..
1) భారత రాష్ట్రపతి ద్వారా ముందస్తు సమ్మతి మాత్రమే అవసరం.
2) భారత రాష్ట్రపతి ముందస్తు సమ్మతి, సంబంధిత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంప్రదింపు అవసరం.
3) సంబంధిత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంప్రదింపు మాత్రమే అవసరం.
4) భారత రాష్ట్రపతి ముందస్తు సమ్మతి, సంబంధిత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంప్రదింపు రెండు అవసరం లేదు.

25. భారత్‌లో మొదటి మునిసిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రాంతం ఏది?
1) ముంబై 2) మద్రాసు
3) కలకత్తా 4) ఢిల్లీ

26. రాజ్యాంగంలోని 163వ అధికరణ ప్రకారం మంత్రి మండలి సలహాను అనుసరించి గవర్నర్ చర్య తీసుకోవాలి. అయితే కింది ఏ విషయాలకు సంబంధించి ఈ నిబంధన వర్తించదు.
ఎ. రాష్ట్ర బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసం పంపడం
బి. శాసన సభలో ప్రసంగించడం
సి. రాష్ట్రపతి పాలన విధించవలసిందిగా రాష్ట్రపతికి సిఫార్సు చేయడం
1) ఎ, సి 2) ఎ, బి, సి
3) బి, సి 4) బి మాత్రమే

27. **ప్రతిపాదన(A):** ఒక రాష్ట్ర బిల్లును రాష్ట్రపతి అమోదానికి ప్రత్యేకించడం గవర్నర్‌కి ఉన్న ఒక విచక్షణాత్మక అధికారం
**హేతువు(R):** రాష్ట్ర శాసన సభ ఆమోదించిన ఒక బిల్లును రాష్ట్రపతి నిరాకరించవచ్చు, పునః పరిశీలించవచ్చు, తిప్పి పంపవచ్చు.
1) A, Rలు రెండు విడివిడిగా సరైనవి, Aకు R సరైన వివరణ
2) A, Rలు రెండు విడివిడిగా సరైనవే కానీ Aకు R సరైన వివరణ కాదు
3) A సరైంది కానీ R తప్పు
4) A తప్పు కానీ R సరైంది.

28. రాజ్యాంగ భూమికను తయారు చేసింది ఎవరు?
1) బి.ఆర్. అంబేడ్కర్
2) బాబూ రాజేంద్రప్రసాద్
3) జె.బి. కృపలానీ
4) జవహర్‌లాల్ నెహ్రూ

29. ఎన్నికల్లో ఓటు వేసిన అభ్యర్థికి ఏ వేలుకు ఇంకు చుక్కను పెడతారు?
1) ఎడమ చేయి చూపుడువేలు
2) ఎడమ చేయి మధ్యవేలు
3) కుడి చేయి చూపుడువేలు
4) కుడి చేయి మధ్యవేలు

30. భారతదేశంలో కలెక్టర్ పదవిని ప్రవేశపెట్టింది ఎవరు?
1) లార్డ్ విలియం బెంటింగ్
2) లార్డ్ వారెన్ హేస్టింగ్స్
3) లార్డ్ కర్జన్ 4) లార్డ్ రిప్పన్

31. ఒక రాష్ట్ర గవర్నర్ అనుభవించే అధికారాలకు సంబంధించి కింది వివరణను పరిశీలించండి?
1) ప్రతి సంవత్సరం జరిగే శాసనసభ తొలి సమావేశం ప్రారంభంలో గవర్నర్ ప్రసంగిస్తారు
2) శాసనసభ పరిశీలనలో ఉన్న ఒక బిల్లుకు సంబంధించి అతడు శాసనసభకు సందేశాలు పంపవచ్చు.
3) అతడు రాష్ట్ర శాసన సభను సమావేశపరచవచ్చు, వాయిదా వేయవచ్చు, రద్దు చేయవచ్చు.
4) రాష్ట్ర హైకోర్టు అధికారాలకు భంగం కలిగించే ఒక బిల్లుకు అతని ఆమోదం తెలుపవచ్చు.

32. కింది వారిలో గవర్నర్ నియమించనిది ఎవరు?
1) రాష్ట్ర మంత్రి మండలి
2) రాష్ట్ర అడ్వకేట్ జనరల్
3) రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్
4) రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు

33. అశోక్ మెహతా కమిటీ పంచాయతీ రాజ్ వ్యవస్థకు ఎన్ని అంచెల విధానాన్ని సిఫార్సు చేసింది?
1) 3 2) 2 3) 1 4) 4

34. భారత రాజ్యాంగంలో 'విద్య' ఏ జాబితాలో ఉంది?
1) ఉమ్మడి జాబితా 2) కేంద్ర జాబితా
3) రాష్ట్ర జాబితా 4) అవశిష్ట అంశాలు

35. ఒక రాష్ట్ర గవర్నర్‌ను అతని పదవి నుంచి రాష్ట్రపతి తొలగించేది ఎప్పుడు?
1) రాష్ట్ర ముఖ్యమంత్రి వినతితో
2) లోకాయుక్త సలహాతో
3) కేంద్ర కేబినెట్ సలహాపై
4) అటార్నీ జనరల్ సలహాపై

36. మూల రాజ్యాంగం ప్రాథమిక హక్కులను ఏడు రకాలుగా వర్గీకరించింది కానీ అవి ఇపుడు ఎన్ని?
1) ఐదు 2) నాలుగు
3) ఎనిమిది 4) ఆరు

37. ప్రస్తుత లోక్‌సభలో సీట్ల కేటాయింపు ఏ జనాభా లెక్కల ప్రకారం జరిగింది?
1) 1951 2) 1971
3) 2001 4) 1991

38. భారత రాజ్యాంగం ప్రకారం ఏ వ్యవస్థను రాజ్యాంగపు 'రక్షకుని'గా గుర్తించారు?
1) పార్లమెంటు 2) సుప్రీంకోర్టు
3) కార్యనిర్వాహకశాఖ 4) ఏవీకావు

39. **ప్రతిపాదన (A):** ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ రాష్ట్ర మంత్రి మండలి అధినేత
**హేతువు (R):** ముఖ్యమంత్రి శాసన సభకు బాధ్యత వహిస్తాడు, సభలో మెజార్టీ మద్దతును అనుభవిస్తాడు.
1) A, Rలు విడివిడిగా సరైనవి. R, Aకు సరైన వివరణ
2) A, Rలు విడివిడిగా సరైనవి కానీ Aకు R వివరణ కాదు
3) A సరైంది కానీ R తప్పు
4) A తప్పు కానీ R ఒప్పు

40. కింది వాక్యాలను పరిశీలించండి.
ఎ. రాష్ట్ర మంత్రిమండలి లేకుండా గవర్నర్ విధులు నిర్వహించలేడు
బి. రాష్ట్ర శాసనసభలో సభ్యుడు కానీ వ్యక్తి మంత్రిగా నియమించలేం
సి. ముఖ్యమంత్రి మరణం/రాజీనామా తర్వాత కొంతకాలం పాటు రాష్ట్రమంత్రి మండలి విధుల్లో కొనసాగుతుంది
డి. ముఖ్యమంత్రి లేనపుడు రాష్ట్రమంత్రి మండలి అత్యవసర సమావేశాలకు హోంశాఖ మంత్రి మాత్రమే అధ్యక్షత వహిస్తాడు.
1) ఎ మాత్రమే 2) సి, డి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

41. **ప్రతిపాదన (A) :** రాష్ట్ర మంత్రి మండలిలోని మంత్రుల సంఖ్య భారత రాజ్యాంగంలో నిర్దిష్టంగా చెప్పలేదు
**హేతువు (R):** మంత్రి మండలి సంఖ్యను నిర్ణయించడంలో అనేక ఒత్తిడిలు పని చేస్తాయి.
1) A, R రెండు విడివిడిగా సరైనవి, Aకు R సరైన వివరణ
2) A, R రెండు విడివిడిగా సరైనవి కానీ Aకు R సరైన వివరణ కాదు
3) A సరైంది కానీ R తప్పు
4) A తప్పు కానీ R ఒప్పు

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 3 | 3) 4 | 4) 1 | 5) 2 |
| 6) 3 | 7) 4 | 8) 4 | 9) 3 | 10) 4 |
| 11) 1 | 12) 1 | 13) 3 | 14) 4 | 15) 3 |
| 16) 3 | 17) 3 | 18) 3 | 19) 3 | 20) 3 |
| 21) 2 | 22) 3 | 23) 2 | 24) 2 | 25) 2 |
| 26) 1 | 27) 2 | 28) 4 | 29) 1 | 30) 2 |
| 31) 4 | 32) 3 | 33) 2 | 34) 1 | 35) 3 |
| 36) 4 | 37) 2 | 38) 2 | 39) 1 | 40) 1 |
| 41) 1 | | | | |